నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఫిబ్రవరి 2, 2025 | www.navatelangana.com

10 రోజులు బ్రైడల్ జ్యువెలరీ షో

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మలబార్ గోల్డ్ , డైమండ్స్, షోరూం మహబూబ్ నగర్ లో ఫిబ్రవరి 10 వరకు బ్రైడల్ జ్యువెలరీ షో బ్రైడల్ జ్యువెలరీ షో నిర్వహిస్తున్నట్లు స్టోర్ డైరెక్టర్ అఖిల్ సయ్యద్ ఇమ్రాన్ నిజాం తెలిపారు. శనివారం షో రూమ్ లో ఈ మేళను ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నమరియు అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్, డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షో"ని మలబార్ గోల్డ్ డైమండ్స్, ఎంతో ప్రసిద్ధిగాంచిందన్నారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు ,సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొం దించిన ఆభరణాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.షోరూములలో ఒకే ఉత్తమమైన ధర విని యోగదారులకి అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ- మహమ్మదాబాద్



మండల పరిధిలోని నంచర్ల గేట్ ఉన్న పల్లవి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై తమ ప్రతిభను కనబరిచారు. శనివారం తమ పాఠశాలలో ఒకరోజు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడి సంబంధించిన సబ్జెక్టులలో తరగతిల వారీగా పాఠాలు బోధించి ఉపాధ్యాయులను ఆకట్టుకుని,ఉపాధ్యాయులతో ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కలెక్టర్ గా ఆఫియా బేగం. డీఈఓగా పి.కార్తీక్ కుమార్. ప్రిన్సిపాల్ గా టంకరి పావని ఒక రోజు పదవిని చేపట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.నిజజీవితంలో కూడా ఇలాంటి ఉద్యోగం పొందాలని భావించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్,పల్లవి పాఠశాల కరస్పాండెంట్ మాధవిలత,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు మన్నిక సౌత్ ఇండియా షాపింగ్ మాల్

- సినీ నటి ఊర్వశి రౌతేల్లా
- నమ్మకంతో వ్యాపారం చేయండి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సాంప్రదాయాన్ని ఆధునిక జీవనశైలిని మేలవించి అన్ని తరాల అభిరుచులకు అనుగుణంగా నాణ్య తకు మన్నికకు ప్రాధాన్యత ఇస్తూ వ్యాపారం చేస్తున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అందరికీ ఆమోద్యమైన ధరల్లో వస్త్రాలు ఉంటాయని సినీనటి రౌతేల్లా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 39వ షోరూంను ఆమె ప్రారంభించారు. హీరోయిన్ రాకతో అశోక్ టాక్ చౌరస్తా నుండి గడియారం చౌరస్తా వరకు సినిమా అభిమానులు సందడి చేశారు. సౌత్ ఇండియాలో షాపింగ్ మాల్ లో వస్త్రాలు కొరండి పండుగలు పెళ్లిళ్ల ఆనందంగా గడపండి అంటూ ఆమె ప్రేక్షకులకు సూచించారు. నమ్మకంతో వ్యాపారం చేయాలని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమాన్యానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ ప్రజలు అందరినీ ఆదరిస్తారని, ఇక్కడి ప్రజలకు మీరు కూడా మంచి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సురేష్ సిర్థ, అభినయ్, రాకేష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై అధికారుల పర్యవేక్షణ.

నవతెలంగాణ నవాబ్ పేట



మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సిద్దోటం తీగలపల్లి కారుకొండ గ్రామాల ప్రజలు తమ కాలనీలలో త్రాగునీటి సమస్యలు ఉంటే సంబంధించిన గ్రామ మండల అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఎంపీడీవో జయరాం నాయక్ సూచించారు. శనివారం సంబంధించిన గ్రామాలలో పర్యటించి పలు ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలపై ఆరా తీశారు.పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకొస్తే సంబంధించిన అధికారులను పంపి త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన సూచించారు. ఈ పది రోజులపాటు సంబంధించిన అధికారులు మీ గ్రామాలలో పర్యటించి సమస్యలపై తెలుసుకుంటారని అన్నారు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేప డతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రు నాయక్ నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీర్ శమీవుల్లాఖాన్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కారుకొండ భూపాల్ రెడ్డి ,తీగలపల్లి ,ఆశన్న తదితరులు ఉన్నారు.

3న మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ జడ్చర్ల



మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి మహమ్మద్ ఇమ్రాన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈనెల 3న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా మెగారక్తదాన శిబిరాన్ని జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్ ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నాము. ఈ యొక్క మెగా రక్తదాన శిబిరాన్ని కి పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని కోరుతున్నాను అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ కోరారు. డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడడం జరుగుతుంది అన్నారు.

ప్రాజెక్టు నీటి గుంతలో పడి అక్క తమ్ముడు మృతి

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామ శివారులో గల పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం తీసిన గుంతలో ప్రమాదవశత్తు ఇద్దరు చిన్నారులు పడి మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన ఆరేళ్ల యాదయ్య కు ప్రాజెక్టు సమీపంలో వ్యవసాయ పొలం ఉంది శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు తల్లితో పాటు కలిసి భాగ్యలక్ష్మి మహేష్ ఇద్దరు కూడా పొలం వద్దకు వెళ్లారు తల్లి వ్యవసాయ పనిలో ఉండగా ఇద్దరు చిన్నారులు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి గుంతలు పడి మృతి చెందారు కాసేపటి తర్వాత చిన్నారుల కోసం తల్లి వెతకగా ఎంతకు కనిపించకపోవడంతో సమీపంలోని నీటి గుంతలు చూడగా అప్పటికే మృతి చెందిన మహేష్ నీటిపై తేలుతూ కనిపించాడు భాగ్యలక్ష్మి ఆచుకి లభించలేదు ఆమె కూడా నీటిలో పడి ఉంటుందని ఆమె కోసం నీటి గుంతలో గాలిస్తున్నారు స్థానికుల ద్వారా జడ్చర్ల పోలీసులకు సమాచారాన్ని అందించారు పోలీసులు రెవెన్యూ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు యాదయ్యకు ఉన్న ఇద్దరు సంతానం గుంతలో పడి మృత్యువాత పడడంతో వారి రోదన వర్ణనాతీరముగా మారింది ఈ సంఘటన ఉదండపూర్ గ్రామం తో పాటు జడ్చర్ల మండలంలో విషాదఛాయలు నింపింది కాగా ప్రాజెక్టులో తీసిన గుంతల వద్ద గుత్తేదారు గాని అధికారులు గాని ఎలాంటి ప్రమాద హెచ్చరికలు చేపట్టకపోవడంతో ప్రాజెక్టు గుంతలు యమపాషంగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శనివారం సిఐటియు జిల్లా కమిటీ ముద్రించిన 2025 క్యాలెండర్ను ఎమ్మెల్యే ఎస్ ఎం శ్రీనివాస్ రెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న, అధ్యక్షులు గోనెల రాములు ,ప్లంబర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముక్తార్ ఖాన్ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నరసింహులు, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కాపు గే రి యాదయ్య, ఎర్ర వెంకటయ్య, కేశవులు, ట్రైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు నాయక్ తదితరులు క్యాలెండర్ విడుదల చేసినారు.

పాలమూరుపై కరుణేదీ ?

పేదల వ్యతిరేక, కార్పొరేట్ల అనుకూల బడ్జెట్



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో 2025-26 సంవత్స రానికి బడ్జెట్ పేదల వ్యతిరేక కార్పొరేట్ల అనుకూలంగా బడ్జెట్ ఉంది.50.65 లక్షల కోట్ల భారీ బడ్జెట్ ప్రవేశపెట్టిన పేదలకు వచ్చే ప్రయోజనం ఏమీ లేదన్నారు. ఈ బడ్జెట్ ను పరిశీలన చేస్తే పేదలకు వ్యతిరేకంగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ గా ఉందన్నారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 1,71,437 కోట్లు, గ్రామీణ అభివృద్ధికి 2,66,817 కోట్లు కేటాయించగా, రక్షణ రంగానికి 4,91,732 కోట్లు, హోం శాఖకు 2,33,211 కోట్లు భారీగా కేటాయించడం చూస్తుంటే అర్థమవుతుందని తెలిపారు. విద్యారంగానికి 1,28,650 కోట్లు, ఆరోగ్య రంగానికి 98, 311 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు. కేంద్ర ప్రభుత్వ అనుకూల రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి ప్రతిపక్ష ప్రభుత్వాలు ఉండే రాష్ట్రాలకు ఈ బడ్జెట్ లో మొండి చేయి చూపించారు.

- ఎ. రాములు,సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి.

దేశవ్యాప్తంగా పెట్టుబడుల ఉపసంహరణ



కేంద్ర బడ్జెట్ చూస్తే... దేశవ్యాప్తంగా పెట్టు బడులను ఉపసం హరించుకునే పరిస్థితులు కనివి స్తున్నాయి. జీడీపీ 4.4 శాతానికి పడిపోయే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఆస్తుల విక్రయానికి రెండో ప్రణా ళికను తయారు చేస్తు న్నట్లు తెలుస్తోంది.12 లక్షల ఆదాయం ఉన్న వారికి పన్ను మినహాయింంపు ఇవ్వడం చిరుద్యోగులకు ఊరట కల్గిస్తోంది.

కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే

పాలమూరులో వికసించలేదు.



కేంద్ర బడ్జెట్‌లో పాలమూరుకు అంతగా ప్రధా న్యత లేకపోవడం అన్యాయమే. ముఖ్యంగా పాలమూరు డబ్లింగ్ వ్యవస్థకు సైతం నిధులు ఇవ్వలేదు. ముఖ్యంగా చిరుద్యోగులకు ఊరట కల్గిందని చెప్పవచ్చు.8 నుండి 12 లక్షల వరకు 10 శాతం, 12 నుండి 16 లక్షల వరకు 15 శాతం 16 నుండి 20 లక్షల వరకు 20 శాతం 24 లక్షలకు పైగా ఉంటే 30 శాతం టాక్స్ ఉంటుందని బడ్జెట్ వల్ల తెలుస్తోంది.

చెర్లకోల లక్ష్మారెడ్డి,
మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు

ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలి

భారత్ వికసించాలంటే రైల్వే, విమానయానంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలి. ముఖ్యంగా రైల్వే లైనుకు ప్రత్యేకంగా నిధులు కెటాయించ కుండా రవాణా సౌకర్యం అందుబాటులోకి రాదు. ఇక వికసిత్ భారత్ ఎలా సాధ్యం అవుతుంది. నిర్మలా సీతారామణ్ బడ్జెట్‌లో సామాన్యులకు చేరువ కావడానికి చేసిన ప్రయత్నం విఫలం అయ్యింది. లెక్కలు అంకెలు తప్ప పేదోడికి ఒరిగేదేమి లేదు.

వి. వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

- ఊసేలేని రైల్వేలైను
- బడ్జెట్‌లో కనబడని పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా
- కేంద్రీయ పాఠశాలల ప్రకటన కరువు

పార్లమెంటులో శనివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో పాలమూరుపై కరుణ చూపలేదు.ఈ జిల్లా ప్రజలు కృష్ణ వికారాబాద్ గద్వాల దోర్నకల్ రైల్వే లైన్‌లకు నిధులు కెటాయించి పనులు చేపడతారని ఊహించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు డీపీఆర్ సైతం తయారు చేసినా కేంద్రం కనికరించకపోవడంతో పలు పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ వంటి పాఠశాలల ఏర్పాటు ఉంటుందని అనుకున్నారు. గద్వాలలో చేనేత పార్కు, అలంపూర్ జోగులాంబ దేవాలయ అభివృద్ధి కోసం నిధులు వస్తాయని అనుకున్నారు.ఇక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని పాలమూరుకు వచ్చిన సందర్బంగా ప్రధాని మోడి ఇచ్చిన హామీ సైతం అమలు కావడం లేదు. హైదరాబాద్ నుండి పాలమూరు వరకు ఉన్న రైల్వే లైన్‌ను డంబ్లింగ్‌గా మార్చడానికి నిధులు సైతం ఇవ్వకపోవడంతో జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మాంత్రి నిర్మలాసీతారామన్ వరసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి 4,91,732 కోట్లు కెటాయించారు. గ్రామీణ అభివృద్ధికి 2,66,817 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించారు. ఆతర్వాత హెూమ్ శాఖకు 2,33,211 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. వ్యవసాయ అనుబంద రంగాలకు 1,71,437 కోట్లు, విద్య 1,28,650 కోట్లు కెటాయించారు. ఆరోగ్యానికి 98,311 కోట్లు, సామాజిక సంక్షేమానికి 60,052 కోట్లు కెటాయించారు. కెటాయింపులు చూస్తే కోట్లు ఉన్నాయి కాని అవి పేదలకు అందేలా లేవు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు ఇంకా అనేక ప్రాజెక్టులు అసంపూర్ణంగానే ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్‌లో మార్పులు చేసి ప్రధాన్యత రంగాలకు నిధులు కెటాయించాలని పలు పార్టీలు, నాయకులు కోరుతున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



కేంద్ర కార్మిక బడ్జెట్ పత్రాలను దగ్ధం

2025 -26 కేంద్ర ప్రభుత్వం శనివారం నిర్మలా సీతారామన్ చేత ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షక, ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామి రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రాం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ విమర్శించారు.శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర నమూనా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.

జి. వెంకట్రామిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నారాయణపేట

జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్,బడ్జెట్ సవరణ చేయాలి



కేంద్ర బడ్జెట్లో నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బీజేపీ పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోంది. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు.

పర్వతాలు, సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి

మహిళలను మరిచారు



సమాజంలో సగ బాగం ఉన్న మహిళలను మరిచారు. ముఖ్యంగా వారికోసం అమలు చేసే సంక్షేమ పథకాలకు నిధులను కోతలు పెట్టారు. కేంద్ర బడ్జెట్ ద్వారా మహిళా లోకానికి ఏవిదంగా బరోసా కల్పిస్తారో కూడా చెప్పలేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రివైజ్ చేసి నిధులు అధికంగా కెటాయించాలి.

పద్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

పాలమూరుకు మొండి చేయి చూపారు



బడ్జెట్‌లో పాలమూరుకు నిధులు కెటాయించడం లేదు.పాత సీసాలో కొత్త సారా అన్నట్లుగా ఉంది కేంద్ర బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో రైల్వే ఊసే ఎత్తడం లేదు. నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు వేస్తామన్న రైల్వే కోసం సర్వే చేశారు. కాని నిధులు కెటాయించడం లేదు. బడ్జెట్‌లో కార్మిక రంగాన్ని సైతం పట్టించుకోలేదు. నిధులు ఇవ్వకుండా అవమాన పరిచారు.

కురుమూర్తి, మహబూబ్‌నగర్ సీఐటీయు జిల్లా కార్యదర్శి

వికసిత్ భారత్‌కు సంకేతం కేంద్ర బడ్జెట్



కేంద్ర బడ్జెట్ లెక్కల పద్దు మాత్రమే కాదు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దార్శనికత అని చెప్పవచ్చు. స్వావలంబన, వృద్ధి మరియు శ్రేయస్సులతో కూడిన బడ్జెట్ ఇది. ముఖ్యంగా చిన్న మధ్య తరగతి ఉద్యోగులకు ఊరట కల్గించే బడ్జెట్ అని చెప్పవచ్చు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసింది. దేశంలోని ప్రతి ఒకరికి ఉత్తేజం కల్గించే బడ్జెట్ అని చెప్పవచ్చు. సాహసోపేతమైన నిర్ణయం దేశ బంగారు బాట వేసేలా ఉన్న బడ్జెట్ ను స్వాగతిస్తున్నాం.

జిక్క రఘునందన్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు

పేదలను నిండా ముంచే బడ్జెట్.



ఆత్మకూరు : "జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి" గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నది. ఇంకా అదనంగా పెంచలేదు. మా వ్యవసాయ కార్మిక సంఘం తరపున సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారుఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది. ఈ బడ్జెట్ బీజేపీ రాజకీయ ప్రయోజన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్.

సోలార్ ఫ్లవర్ ప్లాంట్ కోసం స్థల సేకరణ పరిశీలన



నవతెలంగాణ -బాలానగర్

సోలార్ ఫ్లవర్ ప్లాంట్ కోసం బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి శివారులో గల ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పరిశీలించారు ఈ గుట్ట ప్రాంతాన్ని లెవెల్ చేసి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విశాఖ అధికారులకు ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉత్వ స్థలము ఉన్నచోట సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయాలని సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంబడి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,ఏపీఎం నాగరాజు, తదితరులు ఉన్నారు.

వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండలం మామాదాబాద్ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ అప్పగాల్ల వెంకటయ్య ట్రాక్టర్ మీద నుంచి పడి గాయపడిన అతని కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎస్వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి, వెంకటేష్ గౌడ్, చిన్నవెంకటేష్ పరామర్శించారు. జనవరి 3 తేదీన విధుల్లో ఉండగానే ట్రాక్టర్ పై నుండి క్రిందపడి ఎడమ కాలు తొడ పైన కాలు విరిగి గత 20 రోజులుగా జిల్లా ప్రభుత్వ హాస్పిటల్, ఎస్వీఎస్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సర్జరీ సర్జరీ చేయించుకున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి అతనికి వైద్య ఖర్చులు భరించాలని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా చందర్ జన్మదిన వేడుక

నవ తెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో కొర్రతండా గ్రామపంచాయతీలోని బదిలీ తండా వాసులు కలసి నవతెలంగాణ రిపోర్టర్ చందర్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ముందుగా బదిలీ తండా వాసులతో పాటు యూవ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, లింగ్యా నాయక్, వాల్యా నాయక్, గోపాల్ నాయక్, తేజ్యా నాయక్, రెడ్యా నాయక్, నర్సింహా, సురేష్, భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ ప్రతిష్టను పెంచాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ ప్రతిష్టను పెంచాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. ఈ నెల 6 నుంచి 9 వ తేదీ వరకు విశాఖ పట్నంలోని రాజీవ్ గాంధీ పోర్ట్ ఇండోర్ స్టేడియం లో జరగనున్న అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు ఎంపికైన మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన 10 విద్యార్థులను స్థానిక ఆర్ బి గెస్ట్ హౌస్ లో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఘనంగా సన్మానించి, అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది మాకు ఎంతో గర్వంగా ఉందని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, మంచి ఫలితాలు సాధించి, భవిష్యత్తు లో మీరంతా ఆసియా క్రీడలు, ఒలింపిక్ క్రీడలలో సైతం దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆయన ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ విద్యా నిధి నుంచి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని క్రీడాకారుల యొక్క ఖర్చుల నిమిత్తం అందజేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. కోచ్ జహంగర్ పాషా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, అవేజ్ , షబ్బీర్ అహ్మద్, జఖి, రఫీక్ పటేల్, సదుల్లా, బెజ్జుగం రాఘవేందర్, ఫయాజ్, మోయిజ్, ఇసాఅమోది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు,స్కెల్,పెన్నులు పంపిణీ

నవతెలంగాణ -రాజాపూర్

ప్యాడ్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ శెట్టి.

రాజాపూర్ మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామ పంచాయతీలోని సోమ్లా తండా చెందిన సతీష్ రాథోడ్ రాజాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో వాలంటరీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నా సతీష్ రాథోడ్ .గతంలో రాజాపూర్ మండల కేంద్ర ఎస్సై గా విధులు నిర్వహించిన డి.లెనిన్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఏటా ఫిబ్రవరి మొదటి రోజున ఎస్సై జన్మదినం సందర్భంగా అనాథ ఆశ్రమంలో భోజనం ,ప్యాడ్లను,స్కెల్స్,పెన్నులను అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల రాజాపూర్,కేజీబీవీ రాజాపూర్,శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల,సోమ్లా తండా విద్యార్థులకు రాజాపూర్ మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ శెట్టి, కంప్లేక్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు హనుమప్ప, సంజీవ్ రెడ్డి,సరళ,రాధ,శ్రీనివాస్, శ్యామ్ సుందర్, పద్మావతి, రమాదేవి, మోజోస్,వెంకటేశ్వర శెట్టి, అరుంధతి, వెంకటమ్మ,యాదయ్య,సతీష్ రాథోడ్ కేజీబీవీ ప్రిన్సిపాల్ పావని,ప్రతిభ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ సత్యం,బలరాజ్,సోమ్లా తండా ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కుమార్,సంగీత ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

లేవట్ ప్లాట్లను అక్రమ రిజిస్టర్ చేసుకున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : జేఏసీ



నవతెలంగాణ మిడ్జిల్

మండల కేంద్రంలోని రెయిన్బో వెంచర్లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని జేఏసీ నాయకులు రాజేశ్వర్, తిరుపతి , నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం అక్రమ రిజిస్ట్రేషన్ లపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలో 32 ఎకరాల భూమిని జీపి లేఔట్ చేసి కొంతమందికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేశారు. ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్దిదారులకు తెలియకుండానే అక్రమంగా వ్యవసాయ భూమిగా చూపించి కొంతమంది దళారులు రిజిస్ట్రేషన్ చేయించారని అలాంటి వారిని గుర్తించి వెంటనే పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. గ్రామపంచాయతీకి పది శాతం రావలసిన భూమిని గ్రామపంచాయతీకి ఇవ్వకుండా ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టడానికి దళారులు, మధ్య వర్తులు, గ్రామ పంచయతీకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 32 ఎకరాలలో 10శాతం గ్రామపంచాయతీకి జిల్లా అధికారులు రిజిస్ట్రేషన్ చేయించాలని అట్టి భూమిని మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది యువకులు క్రీడా రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ లకు 10 శాతం భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో వ్యాపార సంఘ నాయకులు శ్రీనివాసులు, నారాయణ, రవీందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మందు తాగి వ్యక్తి మృతి

నవాబ్ పేట : మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కటిక లక్ష్మీబాయి (34) భర్త అయిన కటిక నాగేష్(36) సంవత్సరాలు క్రిమి సంహారక మందు తాగి మృతి చికిత్స పొందుతూ మృతి చెందిన సం ఘటన ఆ గ్రామంలో చోటు చేసు కున్నది.తన భర్త చావుకు నగేష్ అన్న చెన్నోజి కారణం అయ్యారని, రెండు రోజుల క్రితం ఇద్దరు గొడవ పడ్డా రన్నారు. అందుకు కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సంఘటన సంబంధించిన వివరాల ప్రకారం లక్ష్మీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

IN THE COURT OF THE HONORABLE 4TH ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : MAHABUBNAGAR

O.S. No. 905 of 2023

Between:-
Sri Bureddypally Venkataiah ..... Plaintiff
And
V. Rama Rao and others ..... Defendants

NOTICE

To
3. B.Ravi Kumar S/o B. Yellaiah, age: 47 years, Occupation: Real Eastate Business, R/o H.No.4-7-58, Shramnagar Locality of Mahabubnagar proper and District.

Take notice in the above case as the summons/notices sent through process of the court returned as un-served. Therefore, you are hereby informed through this publication that you have to appear in the suit OS No. 905/2023 and IA No.327/2023 before the above said court in person or through an Advocate on behalf of you on 06-03-2025 at 10-30 a.m falling Which the matter will be decided basing on the material available and the above matter on ex parte.

// BY ORDER OF THE COURT //

Sd/-
DODDY SHIVA KUMAR
Advocate,
R/o H.No. 10-4-1/9/A,
Srirama Colony,
Yenugonda,
Mahabubnagar.
Cell. No.9885697791.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
ఆదివారం | ఫిబ్రవరి 2. 2025 | www.navatelangana.com

వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలి.

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వీపనగండ్ల
మండల పరిధిలోని కల్వరాల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్ మియా కుమారులు ఎండి రషీద్ ఎండి ముజీబ్ గద్వాలలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎమ్మెస్ వెల్డింగ్ వర్క్స్ 2024 సంవత్సరంలో రెండో బ్రాంచ్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అప్పట్లో ప్రారంభం చేశారు. ఈ అభిమానంతో శనివారం ఎమ్మెస్ వెల్డింగ్ వర్క్స్ షాపును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి వ్యాపారాన్ని ఇంత మంచిగా కొనసాగిస్తున్నందుకు చాలా అభినందనీయమని కొనియాడారు. ఎండి సర్దార్ మియా తనకు చాలా ఆత్మ మిత్రుడు ఎప్పటి నుంచో బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నారన్నారు. ఇప్పుడున్న అవకాశవాదరా రాజకీయ వ్యక్తుల నుండి దూరంగా ఉండి బి ఆర్ఎస్ పట్ల నాపట్ల అభిమానంతో కొనసాగడం మంచి పరిణామన్నారు.సర్దార్ మియా కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు

ప్రధాన రోడ్డును మరమ్మత్తులు చేయండి



నవతెలంగాణ- మదనాపురం
మదనాపురం నుండి ఆత్మకూరు వైపుకు వెళ్తున్న ప్రధాన రహదారి రైల్వే గేటు సమీపంలోని రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ అన్నారు.ప్రధాన రహదారిపై అంతరాష్ట్రాల వైపు వెళ్ళవచ్చని వాహనదారులకు,ప్రజలకు,ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా రోడ్డు ఉందన్నారు.మదనాపురం రైల్వే గేటు నుండి నెల్విడి స్టేజి వరకు రోడ్డు గుంతలతో చాల ఇబ్బందికరంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వెల్లడించారు.అదేవిదంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఎక్కువగా యాక్సిడెంట్లు అయ్యి ఆస్పత్రుల పాలు అవుతున్నట్లు సూచించారు.ఈ రోడ్డు యొక్క మరమ్మత్తులను వెంటనే చేయించాలని, అదేవిధంగా ఊక చెట్టు వాగుపై నిర్మాణం అవుతున్న బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్అండ్బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామ స్వామిని కలసి వినతి పత్రం అందించి కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మీసాల జ్ఞానేశ్వర్ ఘన సన్మానం



నవతెలంగాణ- వీపనగండ్ల
పాలమూరు ఆర్గానిక్ కెమిస్ట్రీ యూనివర్సిటీ లో పీజీ బాయ్స్ హాస్టల్ అధ్యాపకునిగా యూనివర్సిటీ పీజీ బాయ్స్ మిస్ వాడనుగా సేవలందిస్తున్నందు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ అవార్డు అందుకోవడం జరిగింది. వారిని డాక్టర్ దరువు ఎల్లన్న డాక్టర్ వల్ల గంటి శరత్, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ ఘనంగా శాలువాతో సన్మానించారు. తెలం గాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలమూరు యూనివర్సిటీలో ఫార్మసీ ఆడిటోరి యంలో ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో సన్నాహక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మీసాల జ్ఞానేశ్వర్ కళాకారులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, పాము నాగులు మాదిగ లక్ష డబ్బులు వేల గొంతుకల ప్రతి జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి రవివర్మ తదితరులు పాల్గొన్నారు

వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు



నవతెలంగాణ- వీపనగండ్ల
గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన మధుమేహ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంవత్సరాలు పైబడిన వారికి పరీక్షలు చేసి వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఏఎన్ఎం , ఆశలకు సూచించారు. ఎన్ డి డి ప్రోగ్రాం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జీరో నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఫిబ్రవరి 10 తేదీన ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ప్రతి ఒక్కరికి వేయించాలని కోరారు. గ్రామాలలో వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్ పి డాక్టర్ హిమవర్ధన్, డాక్టర్ శ్వేత డాక్టర్ కర్ణ డాక్టర్ తహూర ,డాక్టర్ జయశ్రీ ,హెచ్ ఈ కేశవులు, సి హెచ్ఓ దయమని సూపర్వైజర్స్ కమలమ్మ, విజయ కుమారి హెల్త్ అసిస్టెంట్ రాములు, జహంగీర్, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు

ఎంపీటీసీ స్థానాలలో అభ్యంతరాలు తెలిపాలి

-రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో బేటీ.

నవతెలంగాణ- నవాబ్ పేట
మండల ఎంపిటిసి స్థానాలైనా 15 సెగ్మెంట్లలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ,బీఆర్ఎస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులతో శనివారం ఎంపీడీవో జయరాం నాయక్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా ప్రాతిపదికన మండలంలో ఉన్న 42 గ్రామపంచాయతీలో 50 వేలకు పైగా ఉన్న జనాభా ప్రకారం ఒక్కో ఎంపిటిసి స్థానానికి 3,500 ఓటర్లకు ఒక ఎంపీటీసీ స్థానం కేటాయించాలనే ప్రతిపాదనతో 15 ఎంపీటీసీ స్థానాలను అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.గతంలో రంగారెడ్డి జిల్లా నుంచి నవాబ్ పేట మండలంలో విలీనం చేసిన 12గ్రామ పంచాయతీలను తిరిగి చౌడాపూర్ మండలంలో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు సంబంధించిన 4 ఎంపీటీసీ స్థానాలు చౌడాపూర్ మండలంలో కలపడం జరిగిందని సూచించారు.ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ భద్ర నాయక్ సూపరింటెండెంట్ గోవిందరెడ్డి ,ఆయా పార్టీల నాయకులు బంక ఆంజనేయులు, సుధాకర్, బడికెల ఆంజనేయులు ,రామకృష్ణ ,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ, బీమా కాల్వలను అనుసంధానం చేయాలని మంత్రి జూపల్లికి వినతి

నవతెలంగాణ వీపనగండ్ల.
మండల పరిధిలోని కల్వరాళ్ల గ్రామ శివారులో ఉన్న కేఎల్ఐ ,భీమ కాలువలను అనుసంధానం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జూపల్లి కృష్ణారావు కి నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ హైదరాబాదులో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతులకు రెండో పంట సాగు చేసుకోవడానికి కొంతమేర సాగునీరు లభ్యంగా ఉంటుందని వివరించారు మంత్రి జూపల్లి కృష్ణారావు కే ఎల్ ఐ, భీమ ఈ ఈ అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటికి సంబంధించిన పదనాలు పంపాలని వాటిని పరిశీలించి నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- పీకే తండా మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సందర్శన





నవతెలంగాణ వనపర్తి
పదో తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఖిల్లా గణపురం మండల పరిధిలోని డీకే తండా శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్ ను, ఘనపురం మండల కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో అధ్యాపకులతో కలెక్టర్ వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. మార్చి 21 నుండి పదో తరగతి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సిలబస్ పూర్తయిందా లేదా? విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, అనే విషయంపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. రివిజన్ టెస్టుల్లో విద్యార్థులకు ఏ విధమైన మార్కులు వస్తున్నాయి అనే వివరాలను తెప్పించుకొని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారు గుర్తించాలని, అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వారిని పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. వెనుకబడిన విషయాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రాథమిక అంశాల నుంచి వారికి బోధించాలని చెప్పారు. ముఖ్యంగా గణితం, సైన్స్, హిందీ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బోర్డు పరీక్షల్లో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ అయ్యేందుకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అందులో భాగంగా వారికి ఉదయాన్నే అల్పాహారం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించడానికి ప్రయత్నించాలన్నారు. పరీక్షలు రాయడానికి ఇప్పుడున్న గడువు చాలా కీలకమని, దీన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఇప్పుడు పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోడల్ పాఠశాలలోని మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేయగా, దొడ్డు బియ్యం వండడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే వడ్డించాలని ఆదేశించారు. దొడ్డు బియ్యం స్టాక్ ను వెనక్కి పంపించాలని, నాణ్యమైన బియ్యం మాత్రమే దించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, మోడల్ స్కూల్ వసతిగృహాన్ని సందర్శించిన కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. భోజనం వండిన తర్వాత విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్లు రుచి చూసి, బాగుంటేనే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. మామిడి మాడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన ఖిల్లా గణపురం మండలం పరిధిలోని మామిడి గ్రామంలో పెండింగ్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం పూర్తి కావలసిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. ఉగాది పండగ లోపు ఇండ్లను నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని మండల తహసీల్దార్ కు సూచించారు. పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో వెంకటాచారి, ఎంఈఓ, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఘనంగా సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ -వనపర్తి
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం మాకినేని బసవపున్నయ్య భవన్ లో సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ ని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా నాయకులు శనివారం కలిసి జాన్ వెస్లీ కి శాలువా కప్పి, మొక్క అందజేసి సన్మానం చేశారు. సిపిఎం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నేటి వనపర్తి జిల్లాకు చెందిన అమరచింత గ్రామానికి చెందిన జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం అందరినీ సంతోషపరిచిందని, సీపీఐ(ఎం) శ్రేణులే కాకుండా, సామాజిక నేతలు, సంస్థలు నాయకులను ఆనందపరిచిందని నాయకులు పేర్కొన్నారు. రాబోయే కాలంలో సామాజిక పోరాటాలు, వర్గ పోరాటాలు పెనవేసుకొని ఉద్యమాలు నిర్మిస్తామని జాన్ వెస్లీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని భవిష్యత్తులో తెలంగాణలో మతసామరస్యం కోసం సెక్యులర్ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మిస్తామని జాన్ వెస్లీ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లోని మెహబూబ్ నగర్ జిల్లా, వనపర్తి జిల్లా, నాగర్ కర్నూలు జిల్లా, నారాయణపేట, గద్వాల జిల్లాలలో బలమైన ఉద్యమాలు నిర్మించి పార్టీని, ప్రజా సంఘాలు విస్తరింప చేస్తామని జాన్ వెస్లీ తెలిపారు. నేటి వనపర్తి జిల్లాలోని అమరచింత లో విద్యార్థి దశలో వామపక్ష విద్యార్థి ఉద్యమంలో ప్రయాణం ప్రారంభమై 1997లో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా 1998లో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా నని ,నాటి నుండి నేటి వరకు అనేక సామాజిక పోరాటాలు, వర్గ పోరాటాలు నిర్మించామని, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేశారని అనేక సమరశీల పోరాటాల్లో జాన్ వెస్లీ పాల్గొన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్టా ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణపేటకు చెందిన టి. సాగర్ ,సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ,వెంకట్ రాములు ,పి. జయలక్ష్మి , వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు బాల్యా నాయక్ ,మహబూబ్ బాషా ,ఎం. పరమేశ్వర చారి , సీపీఐ(ఎం) నాయకులు డి కురుమయ్య, బొబ్బిలి నిక్సన్, జి. బాలస్వామి, జి .గట్టయ్య, నందిమల్ల రాములు ,బిసన్న, ఎం. మన్యం, గంధం రత్నయ్య పాల్గొన్నారు.

ఉన్నతంగా ఎదిగి మంచి పేరు తీసుకురావాలి

- విద్యార్థులకు హాకీ స్టిక్స్,గోల్ బాల్స్...
- ప్రముఖ న్యాయవాది అశోక్ గౌడ్



నవతెలంగాణ - మదనాపురం
విద్యార్థులు చదువులను ఉన్నతంగా చదివి,క్రీడలలో రాణిస్తూ పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ న్యాయవాది అశోక్ గౌడ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో హాకీ స్టిక్స్,గోల్ బాల్స్ ను మండలంలోని అధికారుల చేత అందించారు. మదనాపురం పాఠశాల నుండి జిల్లా, రాష్ట్రస్థాయిలో హాకీ క్రీడలను ఆడి ఎన్నిక కాబడిన విద్యార్థులను అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతిలో 10/10 మార్కులను సాధించిన విద్యార్థులకు ఆర్థిక బహుమతిని అందించారు. జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్న ఆయన పాఠశాలలో చదువుతూ క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి మధ్యలో గడపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అలాంటి వారు ముందు ముందు విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల సిబ్బంది,అధికారులు న్యాయవాది అశోక్ గౌడును ఘనంగా సత్కరించి కొనియాడారు. కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి,హెడ్ కానిస్టేబుల్ విలియం మార్క్,పిఈటి రామ్మోహన్,ఆర్ఐ రాజేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది మహేందర్ గౌడ్,సుదర్శన్ రావు, స్టీరింగ్ కమిటీ సభ్యులు మిషేక్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-పెబ్బేరు
మంచితనానికి మారుపేరుగా ఉన్న పాత పల్లి మాజీ సర్పంచ్ నాతమయ్య గుండెపోటుతో శనివారం ఉదయం అకాల మరణం చెందారు. ఆయన భౌతిక దేహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి లు పూలమాలవేసి నివాళులర్పించారు. గతంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా పనిచేసే సర్పంచ్గా గ్రామానికి విశేష సేవలు అందించారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి తో మంచి నాయకునిగా గుర్తింపు పొందారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికీ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా నాతమయ్యకు గుర్తింపు ఉంది. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డిలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని కోరారు. వారితో పాటు టిఆర్ఎస్ నాయకులు కర్రే స్వామి, వనం రాములు, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, వడ్డే రమేష్, విశ్వరూపం, మధు, మజీద్ తదితరులు ఉన్నారు.

విద్యా నిధి కి మంచి స్పందన : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ విద్యా నిధి కి మంచి స్పందన వస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబ్ నగర్ విద్యా నిధి చెక్కులను దాతలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి నెల లో మొత్తం సుమారు 8 లక్షల 50 వేల రూపాయలు వచ్చాయని ఈరోజు 3 లక్షల 37 రూపాయలు విద్యా నిధి కి సంబంధించిన చెక్కులను కలెక్టర్ గారికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఫిబ్రవరి నెలలో సుమారు 40 లక్షల రూపాయల దాకా విద్యా నిధి కి విరాళాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా నిధి కోసం జిల్లా కలెక్టర్ గారు కూడా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నిధులు సమకూర్చేందుకు సుముఖత వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. ఈ విద్యా నిధి ని పేద విద్యార్థుల చదువుకు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైతే అత్యవసరమైన అవసరాలు ఉన్నాయో వాటి ఏర్పాటుకు వినియోగిస్తామని ఆయన చెప్పారు. అలాగే ఈ నెల 6- 9 వ తేది వరకు విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు జిల్లా విద్యార్థులు పోతున్నారని వారి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయల ను అందిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్, విద్యా నిధి దాతలు పోతన్ పల్లి మోహన్ రెడ్డి, రాషెద్ ఖాన్, ఆంజనేయులు, మద్దూరు, రాఘవేందర్, మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆర్పీలు , ఆర్టిక్యూ రమాకాంత్, రమేష్ పాల్గొన్నారు .



దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం.

- కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి.



నవతెలంగాణ ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో శనివారం సాయంత్రం రోడ్లు భవనాల అతిథి గృహం నందు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు నిరంతర ప్రక్రియని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమి లేని నిరుపేదలు ఉపాధి హామీ కనీసం 20 రోజులు చేస్తే చాలు వీటికి అర్హులు అవుతారని ఆయన తెలిపారు. ప్రతి రైతుకు రైతు భరోసా అమలు చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు 40 లక్షల రేషన్ కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు వివిధ పథకాల ప్రకటించిన జాబితా తుది జాబితా కాదని వాటిలో అర్హులైన వారిని గుర్తించి తుది జాబిత తయారు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరు దిగులు చెందవద్దని ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ మహిళలు ఇల్లు లేని స్థలం ఉన్న వారిని గుర్తించడం, రేకులు ఉన్న వారిని గుర్తించడం వారిలో ఎస్సీ,బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇదివరకు సంవత్సర కాలంలో మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, మొదలగు వాటితో ప్రజలు కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నారని ఆయన తెలిపారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన దీ మా వ్యక్త ప్రచారం.కాంగ్రెస్ కార్యకర్తలు విభేదాల విస్తరించి కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేసి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, సీనియర్ నాయకులు తూంపల్లి మహేశ్వర్ రెడ్డి, షబ్బీర్, గణేష్, ఎన్ఎస్యుఐ నాయకులు జుబేర్, బాల గౌడు, నిరంజన్, మహమూద్, పాల్గొన్నారు.

మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు

-లోకల్ కంప్లయింట్ కమిటీ చైర్మన్, స్పెషల్ డిప్యూటీ కలక్టర్ ప్రమోదిని



నవతెలంగాణ- వనపర్తి
పని చేసే చోట మహిళలకు వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని లోకల్ కంప్లయింట్ కమిటీ చైర్మన్, స్పెషల్ డిప్యూటీ కలక్టర్ ప్రమోదిని అన్నారు. వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి. సమావేశ మందిరంలో శనివారం మధ్యాహ్నం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లోకల్ కంప్లయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. పురుషులతో సమానంగా మహిళలు పని చేసుకునే విధంగా మహిళా రక్షణ చట్టాలు, జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేసేందుకు ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, ఆ పై జిల్లాస్థాయిలో లోకల్ కంప్లయింట్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ ప్రమోదీని మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. కార్యాలయాలలో తదితర ప్రదేశాలలో మహిళలపై శారీరిక, మానసిక వేధింపులకు పాల్పడితే బాధ్యులపై చట్ట పరంగా తగిన శిక్షలు ఉంటాయని బాధితులు ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని లేదా లోకల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. లోకల్ కంప్లయింట్ కమిటీ మొదటి సమావేశం శనివారం నిర్వహించగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రజనీ మహిళల రక్షణ చట్టాలు, లైంగిక వేధింపుల విధానాలు, చట్టం ద్వారా మహిళలకు రక్షణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు , మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందన్నారు. అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు టోల్ ఫ్రీ నెంబర్.15100 కాల్ చేసి పొందవచ్చని తెలిపారు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి సుధా రాణి, కమిటీ సభ్యులు డి.ఆర్డీఓ ఉమాదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పరిమళ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్, సిడిపిఓలు, లక్ష్మమ్మ హజీరా, బాలేశ్వరి, సూపర్డెంట్ అరుంధతి, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ , జనరల్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

నవ తెలంగాణ వనపర్తి
నిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి అలే శ్రీనివాసులు గోపాల్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ శ్రీనివాస్ పి హెచ్ సి రోగ నిర్ధారణ పరీక్షల రూమ్ ను డెలివరీ రూమ్ ను ఫార్మసీ స్టోర్ ను శనివారం పరిశీలించారు. వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి సోమవారం నుండి ప్రతి గ్రామం లో 30 సంవత్సరాలు దాటిన వారికి ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్షలు, పీ హెచ్ సి పరిధిలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అలాగే నులిపురుగుల నిర్మూలన గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని కృష్ణకుమారి, డాక్టర్ చాంద్ పాషా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిద్ధ గౌడ్, మహేశ్వర చారి, పీ హెచ్ సి సూపర్వైజర్లు, స్థానిక వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కోటి 20 లక్షల మంజూరుపై హర్షం

నవతెలంగాణ- పెబ్బేరు
పెబ్బేరు మండల పరిధిలోని గ్రామాలకు ఎస్సీ ఎస్టీ లోకేషన్ లో సీసీ రోడ్స్ అండ్ డ్రైనేజీ నిర్మాణాలకు కోటి 20 లక్షలు మంజూరు అయినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిధులు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి కి పెబ్బేరు మండల ఎస్సీ ఎస్టీ గ్రామాల ప్రజల తరపున హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ విజయ వర్ధన్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆల్ ఇండియా క్రికెట్ విజేత మన్నెవారిపల్లి జట్టు



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గత వారం రోజులుగా ఆల్ ఇండియా క్రికెట్ పోటీలు సీవీకే క్రికెట్ కప్ అధ్యక్షులు చంద్రమోహన్, కార్యదర్శి కటకం రఘు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. శనివారం ఫైనల్ పోటీలు జరిగాయి. కర్నాటకకు చెందిన బళ్లారి క్రికెట్ జట్టు, అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి క్రికెట్ జట్టు పోటీపడ్డాయి. మొదటగా బళ్లారి క్రికెట్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 10 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన మన్నెవారిపల్లి క్రికెట్ జట్టు 187 పరుగులు చేసి విజయం సాధించారు. క్రికెట్ పోటీలు చూడడానికి వివిధ జిల్లాల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి క్రీడాభిమానులు తరలివచ్చారు. క్రీడాకారులతో అభిమానులతో ఎన్టీఆర్ స్టేడియంలో సందడి నెలకొంది. క్రికెట్ పోటీలను స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, పరిశీలించారు. అనుష కన్‌స్ట్రక్షన్ అధినేత జలంధర్ రెడ్డి వారి సౌజన్యంతో విజేతలైన జట్టులకు బహుమతులు ప్రధానం చేశారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆల్ ఇండియా క్రికెట్ పోటీలను విజయవంతం చేసినందుకు క్రీడాకారులను, అభిమానులను ఎమ్మెల్యే అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రతి ఒక్కరు ఆటలు ఆడడం అలవాటు చేసుకోవాలన్నారు. విజేత జట్టు ఎన్టీఆర్ స్టేడియం నుంచి ర్యాలీ నిర్వహించారు.

పశువులకు ఉచిత ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువులకు ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 పశువులకి గర్భకోశ వ్యాధి చికిత్సలు, 36 పశువులకి సాధారణ చికిత్సలు, 47 దూడలకి నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, సిబ్బంది తిరుపతయ్య, శాంతయ్య, గోపాల మిత్ర సూపర్వైజర్ రవీందర్ గౌడ్, గోపాలమిత్ర జగ్జీవన్, స్వామి, పాడిరైతులు వున్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్

నవతెలంగాణ-ఊరుకొండ

కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేదల ప్రభుత్వమని.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా గిరిజన తండాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి తండా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పరచడమే ధ్యేయంగా పెట్టుకుని ఊరుకొండ మండలంలో పలు బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. మండలంలోని ఊర్కొండపేట-ఠాకూర్ తండా వరకు, ఠాకూర్ తండా నుంచి బూర్గు వాని కుంట తండా వరకు, రెడ్యా తండా నుంచి ఊర్కొండపేట వరకు, రాంరెడ్డిపల్లి నుంచి బాల్య లోక్య తండా వరకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయుడిగా ఎస్.శివ, జిల్లా విద్యాధికారిగా అఖిల్, మండల విద్యాధికారిగా అనిల్ తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు. విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధిస్తుంటే ఉపాధ్యాయులు పరిశీలించి వారికి మార్కులు వేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి లీటర్ల బెల్లం పానకం ధ్వంసం





నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి, పోచమ్మ గడ్డ తండా, సిలోనిభావి తండాలలో కల్వకుర్తి ఎక్సైజ్ స్పెషల్ టీం, డీటీఎఫ్ మహబూబ్‌నగర్ స్పెషల్ టీం ఆధ్వర్యంలో సంయుక్తంగా జరిపిన ఎక్సైజ్ దారుణంలో వెయ్యి లీటర్ల బెల్లం పానకం, 20 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశారు. శనివారం తెల్లవారుజామున నిర్వహించిన దాడులలో పోచమ్మ గడ్డ తండా నుంచి పోతేపల్లి గ్రామానికి హీరో కంపెనీకి చెందిన ద్విచక్ర వాహనంపై నాటుసారా తరలిస్తున్న శంకర్ అనే యువకుడిని అరెస్ట్ చేసి బైక్ సీజ్ చేసినట్లు తెలిపారు.దాడులలో ఎస్ఐలు వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఐలు రాజేం దర్, పురుషోత్తం రెడ్డి, సిబ్బంది మహేష్, సిరాజ్, రూద్యా, రుకా నాయక్, ఎరియా, మాధవి, పరశురాం పాల్గొన్నారు.

'ప్రజా యుద్ధ నౌక గద్దర్ సేవలు చిరస్మరణీయం'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రజా యుద్ధనౌక గద్దరన్న సేవలు చిరస్మరణీయమని జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షుడు తుపాకుల వెంకటేష్, తెలంగాణ సాంస్కృతిక సారధి రమాదేవి, సహాయ కార్యదర్శి కాటపాగ నరసింహ, తన్నీరు మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న జన్మదిన వేడుకలను మండల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన పాటలను పాడి బస్టాండ్‌లోని ప్రజల హృదయాలను కరిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ శక్తి కాదు ఒక సామూహిక శక్తి అని ఆయన నిరంతరం బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోరుతూ తన ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేశారన్నారు. కార్యక్రమంలో పి.పర్వతాలు, జె.జ్యోతి, గద్దం యాదగిరి, సి.విష్ణు, సలేశ్వరం, మధు, అంజి, శంకర్, మరికల్ యాదగిరి కళాకారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి సన్మానం







నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలలో నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) నాయకులు హైదరాబాద్ మాకినేని బసవ పున్నయ్య భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అమరచింత గ్రామానికి చెందిన జాన్ వెస్లీ సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం అందరినీ సంతోషపరిచిందని, సీపీఐ(ఎం) శ్రేణులే కాకుండా, సామాజిక నేతలు, సంస్థలు నాయకులను ఆనందపరిచిందని, రాబోయే కాలంలో సామాజిక పోరాటాలు, వర్గ పోరాటాలు పెనవేసుకొని ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని భవిష్యత్తులో తెలంగాణలో మతసామరస్యం కోసం సెక్యులర్ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా, వనపర్తి జిల్లా, నాగర్‌కర్నూలు జిల్లా, నారాయణపేట జిల్లా, గద్వాల జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తూ బలమైన ఉద్యమా లు నిర్మించి పార్టీని, ప్రజా సంఘాలు పెరుగుదలకు ఆయన శ్రమించి పనిచేశారన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేదానికి కార్యకర్తలు పని చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, దేశ్య నాయక్, సి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, నరసింహ, మల్లయ్య, పొదీల రామయ్య మల్లేష్, ఈశ్వర్, కొంపల్లి అశోక్, పరశురాములు, శివవర్మ, తారాసింగ్, బాల స్వామి, లక్ష్మణ్, నాయకులు అశోక్, అంతటి కాశన్న, మోహన్, హనుమంతు, సయ్యద్, సురేష్ తదితరులున్నారు.

వంగూరు : సీపీఐ(ఎం) నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శనివారం జాన్‌వెస్లీని హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం ఎంబి.భవనంలో వంగూరు మండల వాసులు కలిసి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. కలిసిన వారిలో మండల కార్యదర్శి బాలస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు పులిజాల పరశురాములు, ఏపీ మల్లయ్య, సీఐటీయూ నాయకులు పరశురాములు తదితరులున్నారు.

కోడేరు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వాసి జాన్ వెస్లీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయం ఎంబి. భవన్‌లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/తాడూర్

జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్ చేశారు. జాతీయ రహదారి పేరుతో దళితుల భూమి ప్రధాన లక్ష్యంగా రూట్ మ్యాప్ రూపొందించడం పెత్తందారులకు ప్రభుత్వం ఊడిగం చేసే విధంగా ఉందని, ఆ అలైన్‌మెంట్ వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో తాడూరు మండల కేంద్రానికి చెందిన రైతులు ఆత్మహత్యకు పాల్పడిన బాధితులను సీపీఐ(ఎం) నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి - నంద్యాల జాతీయ రహదారి 165/కే భూ సర్వేను ఆపాలని అలైన్‌మెంట్‌కు సంబంధించిన రూట్ మ్యాప్ వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ఉదయం తాడూరు గ్రామంలో భూ సర్వే కోసం పోలీసు బందోబస్తు ఉపయోగించి మూడుసార్లు సర్వే నిర్వహించారు. అలైన్‌మెంట్ పేరుతో దళితుల భూములను ఆక్రమించుకోవడానికి అధికారులు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి 167/కే తాడూర్ బైపాస్‌కు సంబంధించిన తమ భూములు తమకు జీవన ఆధారం కనుక మాకు బైపాస్ రోడ్డుకు భూములు ఇవ్వలేమని బాధితులు ఎంత మొరపెట్టుకున్నా అధికారులు వినిపించకపోవడం దళితులే లక్ష్యంగా భూములు సర్వే చేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. దళితులు జీవించడానికి మరే ఇతర ఆస్తులు లేవని కేవలం వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులను జాతీయ రహదారి పేరుతో అలైన్‌మెంట్ మార్చి మోసం చేయడం, దగా చేయడం సరైంది కాదన్నారు. భూస్వాముల భూములు పక్కకు పెట్టి కేవలం ఎకరా, అరెకరం ఉన్న రైతులను మాత్రమే టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో 10ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించాం. కానీ మళ్ళీ ఇప్పుడు జాతీయ రహదారి పేరుతో సర్వేను కొనసాగించడం సరైంది కాదన్నారు. సర్వే నిర్వహించడం వల్ల ఇద్దరు తాడూరు గ్రామానికి చెందిన రైతులు ఒకరు పురుగుల మందు తాగి, మరొకరి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యలకు పాల్పడడం ఈ ప్రభుత్వ హత్యలేనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జాతీయ రహదారి పేరుతో రూపొందించిన అలైన్‌మెంట్ వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, శివ వర్మ, గుంపల్లి అశోక్, లక్ష్మణ్, తారా సింగ్, నాయకుల సురేష్, శంకర్ పాల్గొన్నారు.

పాత అలైన్‌మెంట్ ఏదైతే ఉందో దాని ప్రకారమే కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారి 167/కే తాడూర్ బైపాస్ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పాత అలైన్‌మెంట్ ఏదైతే ఉందో దాని ప్రకారం రహదారి నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగాన్ని సమీకరించి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

తాడూర్ : దళితుల భూమి జోలికొస్తే ఖబడ్దార్ అని, కల్వకుర్తి-నంద్యాల జాతీయ రహదారికి 165/కే భూ సర్వేను ఆపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ డిమాండ్ చేశారు. తాడూరు గ్రామంలో శనివారం భూ సర్వే కోసం పోలీసు బందు మధ్య మూడుసార్లు సర్వే నిర్వహించి నాలుగో సర్వే దళితుల భూములగుంట సర్వే చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా సర్వే పనులు ఆపకుంటే ప్రభుత్వ కార్యాలయం ముందు ఆత్మహత్యలు చేసుకుంటామన్నారన్నారు. పురుగుల మందు తాగిన రైతులు మంచెల శేఖర్, చింత కురుమూర్తిని డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్ఎంఓ దశరథం, ఆర్ఎంఓ ఆజంలను ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ, వార్ల వెంకటయ్య, కే.కేశవులు గౌడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ పాల్గొన్నారు.

రేపు విద్యా వైజ్ఞానిక సదస్సు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) కొల్లాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉదయం 9:30గంటలకు విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా టీఎస్ యూటీఎఫ్ కార్యదర్శులు నాగపూరి చంద్రశేఖర్, మహేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరై సర్వీస్ రూల్స్, లీవ్ రూల్స్ అనే అంశంపై, అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య ప్రభుత్వ విద్యారంగ సమస్యలు-పరిష్కార మార్గాలు అనే అంశంపై మాట్లాడతారని తెలిపారు. ఉపాధ్యాయులకు అతి ముఖ్యమైన, ఉపయోగకరమైన తరగతులకు నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.గౌస్ పాషా, డి.మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును పొడిగించాలి'

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8, 9వ తరగతి అడ్మిషన్స్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల కామన్ ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ఇటీవల విడుదల చేయగా ప్రవేశ పరీక్ష దరఖాస్తుల చివరి తేదీ ఫిబ్రవరి 1, 2025 వరకే ఉందని, వెంటనే గడువు తేదీని పెంచాలని జిల్లా స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్‌ను కలిసి గురుకుల కామన్ టెస్ట్ అప్లి కేషన్ తేదీలను పొడిగించి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి తగిన సమయం ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గురుకులాల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలంటే కులం, ఆదాయం సర్టిఫికెట్ అవసరం లేకుండానే అప్లికేషన్ అయ్యేదని, విద్యార్థికి గురుకుల సీటు పొందిన తర్వాతనే కులం, ఆదాయం సర్టిఫికెట్లను సంబంధిత రెవె న్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా తీసుకువచ్చే వాళ్ళని, కానీ ప్రస్తుతం ఇప్పుడు కొత్త విధానం ప్రకారం కులం, ఆదాయం సర్టిఫికెట్స్ లేకపోతే అప్లికేషన్ కావడం లేదన్నారు. నిరుపేద కుటుంబాలకు కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేయడంలో సరైన అవగాహన లేక పోవడం వల్ల, కార్యాలయాలలో టెక్నికల్ సమస్యలు రావడం వల్ల చాలా మంది విద్యార్థులు గురుకుల నోటిఫికేషన్‌కి దరఖాస్తులు చేసుకోలేక పోయారని తెలిపారు. వెంటనే గురుకుల కామన్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల తేదీలను పొడిగించి, విద్యార్థులకు దరఖాస్తులు చేసుకోవడానికి తగిన సమయం ఇచ్చే విధంగా పై అధికారులకు సూచించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కమాండర్ సంపత్ కుమార్, జిల్లా నాయకులు ఆలేరు మల్లేష్, కొమ్ము అఖిల్, బొపెల్లి మల్లేష్, కమ్మారెడ్డిపల్లి చందు, దామోదర్ పాల్గొన్నారు.

పరిశోధన అంటే కొత్త విషయాలు కనుగొనడం

- అటానమస్ కళాశాల ఆర్థిక శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.శివప్రసాద్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పరిశోధన అంటే కొత్త విషయాలు కనుగొనడమని మహబూబ్‌నగర్ ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ఆర్థిక శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.శివప్రసాద్ అన్నారు. శనివారం కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో, ఇతర విభాగాల సహకారంతో కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎస్.ఉదయ్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులలో పరిశోధన అభివృద్ధి అనే అంశంపై విస్తృత ఉపన్యాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరిశోధన అంటే కొత్త విషయాలను కనుగొనడం, విశ్లేషించడం సమస్యలకు సృజనాత్మకంగా పరిష్కారాలను వెతకడమని అర్థమన్నారు. విద్యార్థులు పరిశోధన చేయడం వల్ల వారి ఆలోచన శక్తి విశ్లేషణ సామర్థ్యం, నూతన ఆవిష్కరణల మీద ఆసక్తి పెరిగి, తద్వారా ఏదైనా రంగంలో సమగ్ర అవగాహన పెంపొందుతుందన్నారు.ఒక విద్యార్థి పరిశోధనలో పాల్గొంటే పుస్తకాల పరిమితిని దాటి ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకొని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్త, ఆవిష్కర్త లేదా ఆలోచనపరుడిగా ఎదిగి, సమాజంలో ఉన్న సమస్యలకు శాస్త్రీయంగా పరిష్కార మార్గాలను కనుగొని సమాజానికి మేలు చేసే ఒక గొప్ప వ్యక్తిగా ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో అధ్యాపకులు టి.వెంకటయ్య, డాక్టర్ సి.రమేష్ కుమార్, ఎం.కురుమయ్య, శివుడు, సోఫీ పాషా, విష్ణు, బాలరాజు, మౌనిక బోధనేతర సిబ్బంది తిరుపతయ్య, వనజ కుమారి, బాలయ్య, మల్లికార్జున్, షేక్ బాషా, విష్ణు, వెంకటస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన అభయుడి బ్రహ్మోత్సవాలు

- ముగింపులో పోటెత్తిన భక్తజనం





నవతెలంగాణ - ఊరుకొండ

గతవారం రోజులుగా వైభవంగా కొనసాగిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. నాగర్‌కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహోత్సవాలు జనవరి 25 శనివారం వైభవంగా ప్రారంభమై ఫిబ్రవరి 1 శనివారం చివరిరోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ముగింపులో భాగంగా దేవాలయ పాలకమండలి ఛైర్మెన్ నారెడ్డి సత్య నారాయణ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో, భజన పాటలతో స్వామివారి మూల విరాట్‌ని పల్లకి సేవలో ఊరేగిస్తూ సిద్ధి వినాయక దేవాలయం వద్ద ఉన్న కోనేరులో స్వామివారి మూలవిరాట్‌కు చక్రస్నానం నిర్వహించి..తొలి పూజ సిద్ధి వినాయక మండపం వద్ద నిర్వహించి అనంతరం దేవాలయంలో స్వామివారికి అభిషేక పూజలు, అష్టోత్తర నామాలు.. మంత్రపుష్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి మూలా విరాట్‌ను గ్రామ ప్రజలు, భక్తుల మధ్య పల్లకిలో ఊరుకొండ పేటలోని పురవీధుల గుండా ఆట పాటలతో.. భజనలు వాయిద్యాలతో.. ఆడపడ చుల మంగళహారతులతోస్వామివారిని అర్చకులు సిరివెల్లి దత్తాత్రేయ శర్మ, శ్రీను శర్మ ఇంటికి తీసు కెళ్లడంతో అభయుడి బ్రహ్మోత్సవాలు ముగిసాయి. కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు దారా బంగారయ్య, విజేందర్, గోపినాయక్, బొందయ్య గౌడ్, వెంకటయ్య, పత్యానాయక్, మల్లేష్ యాదవ్, రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య, ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫీషియల్ మెంబర్ మహేష్ స్వామి, నాయకులు మనోహర్‌రెడ్డి, రమేష్ నాయక్, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌గౌడ్, దేవాలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, దేవాలయ సిబ్బంది మారుతీరావు, వరలక్ష్మి అర్చకులు దత్తాత్రేయశర్మ, శ్రీను శర్మ, ప్రవీణ్, రాఘవేందర్, లక్ష్మీకాంత్, సిబ్బంది శ్రీశైలం, మహేష్, అభి, భక్తులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రైల్వే లైన్‌కు అత్యధికంగా బడ్జెట్ కేటాయించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ



నవతెలంగాణ-తాడూర్

కేంద్ర బడ్జెట్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాకు చిరకాల స్వప్నం అయినా రైల్వే లైనుకు అత్యధికంగా బడ్జెట్‌ను కేటాయించాలని, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ డిమాండ్ చేశారు. తాడూరు మండలం బలాన్‌పల్లి గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ 100 శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీపీఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాకు చిరకాల స్వప్నమైన రైల్వే లైన్‌ను మంజూరు చేయుటకు అత్యధికంగా బడ్జెట్‌ను కేటాయించాలని, అదే విధంగా వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ఎండి.కుదుబుద్దీన్, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి దాంగట్ల, వెంకటస్వామి, నాయకులు కొండన్న గౌడ్, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాతీర్పును మాజీ సీఎం కేసీఆర్ ఏనాడు గౌరవించలేదు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

అధికారంలో ఉన్న 10ఏళ్లలో మాజీ సీఎం కేసీఆర్ ఏనాడైనా ప్రజా తీర్పును గౌరవించారా అంటూ కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పామ్ హౌస్ నుంచి బయటకు వస్తే ఎట్లా ఉంటదో మేము చూస్తాం. ఇంకా మిమ్మల్ని భరించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నా రు. కేసీఆర్ పదేళ్ల పాలన పూర్తిగా అవినీతి అక్రమాలతో కూడుకుందన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్రాన్ని దోచుకుని ఫామ్ హౌస్‌లో ఉండి ఇవాళ బయటకు వస్తానంటున్నారు. ఆయన మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కేవలం పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు వాళ్లను వీళ్లను కేసీఆర్ ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఇప్పుడు సూక్తులు మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం పడుతుంది. ఏడాది పాటు కనిపించని కేసీఆర్ ఏమొకం పెట్టుకొని బయటకు వస్తడో తెలుస్తది. వాళ్ల, వీళ్లను బతిమిలాడుకొని పార్టీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. బీజేపీ ఆటలో మీరు ఎట్లా కీలుబొమ్మగా మారారో అంతా తెలుసు. భారతీయ జనతా పార్టీ ముసుగులో భారాస పేరు పెట్టుకుని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌తో వస్తే ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో చూద్దాం. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులకు ఎలాంటి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జోగులాంబ -గద్వాల
ఆదివారం | ఫిబ్రవరి 2. 2025 | www.navatelangana.com

బాలికలకు రక్షణ కల్పించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలో ఐడిఓ సి సమావేశ మందిరంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధ్యక్షతన మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు మాటాడుతూ బాలికల సంరక్షణకు సంబంధించిన శాఖలు కలిసి పనిచేయాలని అన్నారు. బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే అంశంపై గ్రామస్థాయి అధికారులకు అవగాహన కల్పించాలని దాని ద్వారా ప్రజలకి ఈ కార్యక్రమం విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు, అలాగే సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని ఎక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్న తెలిస్తే నర్సింగ్ హెూమ్ హాస్పిటల్స్ పైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు బాలికల విద్య ప్రోత్సహించడానికి ఇందులో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, ఎస్సీ సంక్షేమం అధికారి సరోజ, బీసీ సంక్షేమం అధికారి రమేష్ బాబు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి హృదయ రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, మహిళా సాధికారతకు జిల్లా కేంద్రం జిల్లా సమన్వయకర్త జ్యోత్స్న పాల్గొన్నారు.

43 మంది బాల కార్మికులకు విముక్తి

- తమ చిన్నారుల మంచి భవిష్యత్‌కు తల్లిదండ్రులు తోడ్పడాలి
- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్-XI బృందం దాడులు నిర్వహించి జిల్లావ్యాప్తంగా 43 బాలకార్మికులను గుర్తించి వారిని పని నుండి విముక్తి కలిగించి, అందుకు సంబంధించి 2 కేసులు నమోదు చెయ్యడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు జిల్లాలోని బైక్ షాపులు కిరాణం షాపులు హోటల్స్ దాబాలలో, రెస్టారెంట్స్ పరిశ్రమలలో పంట పొలాలలో విస్తృతంగా తనిఖీలు చేసి 43 మంది బాల కార్మికులను గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు.చిన్నారులను బాల కార్మికులుగా పెట్టుకున్న సంఘటనకు సంబంధించి 2 కేసులు నమోదు చెయ్యడం జరిగిందనీ అన్నారు. గుర్తించిన వారిలో 11 మంది బాలికలు ఉండగా 32 మంది బాలురు ఉన్నారని, గుర్తించిన వారిని DCPO వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు. అలగే స్కూల్ డ్రాప్ ఔట్ అయిన మరో 183 పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి పాఠశాలలో చేర్పించడం జరిగిందనీ, జిల్లాలో బాల బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ చిన్నారుల మంచి భవిష్యత్‌కు తల్లిదండ్రులు తోడ్పడాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి కానీ 1098కి కానీ కాల్ చేసి వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ సూచించారు.

కృష్ణవేణి ప్రైవేట్ హైస్కూల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ కి ఫిర్యాదు
- బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని చైల్డ్ వెల్ఫేర్ చైర్పర్సన్ ని కలిసి ఐజ మండల కేంద్రంలోని కృష్ణవేణి ప్రైవేట్ హైస్కూల్లో విద్యార్థిని చితకబాదిన సంఘటన పైన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ రెండవ తరగతి విద్యార్థి విరాట్ శంకర్ ను చితకబాదిన ఘటనలో కేవలం ఆ టీచర్ పైన నెపంవేసి ఆమెను తొలగించినమని కప్పిపుచ్చడం కుట్రపూరితం అన్నారు. ఇందులో టీచర్ ప్రమేయం ఏమీ లేదు అయితే ఫీజుల దోపిడీలో భాగంగా టీచర్ పైన యజమాని ప్రెషర్ పెట్టి నీవు ఏం చేస్తున్నావ్ ఫీజులు వసూలు చేయాలని ఇబ్బంది పెట్టడం వల్లనే ఆమె ఇబ్బందికి గురై విద్యార్థిని ఆమె చిట్కా బాగుంది. డీఈఓ కూడా ఆమెను తొలగించినామని చెప్పడం కరెక్ట్ కాదు ఆమె ఏమైనా గవర్నమెంట్ టీచర్..? ఆమె తొలగించినామని చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. కాబట్టి కలెక్టర్ తక్షణమే స్పందించి యజమాని పైన కఠినమైన చర్యలు తీసుకొని ఆ పాఠశాల గుర్తింపు ను రద్దు చేయాలి అని అన్నారు. ఆ స్కూల్ యజమాని అధిక ఫీజులు వసూలు చేస్తూ మరియు సరైన సౌకర్యాలు కూడా లేవు బాలికలకు సరైన టాయిలెట్స్ లెట్రిన్స్ కూడా లేవు. దొంగ చాటున హాస్టల్ కూడా నడుపుతున్నాడు ఎంఈఓ గారు తనిఖీలు చేయడం లేదు. కేవలం విద్యను వ్యాపారంగా చేస్తూ ఫీజులు పేరుతో విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అర్హత లేని వారితో తక్కువ జీతాలు ఇచ్చి నాసిరకం విద్యను అందిస్తూ విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పుల్లూరు టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యూటర్న్ తీసుకుంటున్న లారీని, హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న బస్సు ఢీ కొట్టింది. ఆ వెనకే ఆ బస్సును హైదరాబాద్ నుంచి తిరుపతి వెళుతున్న బస్సు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. తిరుపతి వెళుతున్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40 మంది ప్రయాణికుల కు గాయాలు. క్షతగాత్రులను కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కడప వెళుతున్న బస్సులో ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి.

బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



నవ తెలంగాణ-అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో జనవరి 30నుండి నిర్వహించబడుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. శనివారం ఆలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు, శివరాత్రి మహోత్సవాలకు హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, కే. గోపాల్, జే. సరస్వతి, జి. పులెందర్, ఏ. వెంకటేశ్వర్లు, జీ. వెంకటేశ్వర్లు, జగన్ మోహన్ నాయుడు, జయరాముడు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు, ఎక్స్ ఆఫీసియో సభ్యులు డి. ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నడిగడ్డలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులకు సూచించారు. సీపీఐ(ఎం) నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు జాన్ వెస్లీని హైదారాబాద్‌లోని ఎంబీ భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా నడిగడ్డలో అగ్రకుల భూస్వాముల పాలనలో నలుగుతున్న ప్రజలకు అండగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు ప్రజా పోరాటాలను విస్తృతం చేసి చేసి పార్టీని ప్రజా సంఘాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా రైతాంగ సమస్యలైన సిడ్ పత్తి రైతులు ప్రాజెక్టులు, రిజర్వాయర్లకు సంబంధించిన సమస్యలు విద్యా వైద్యరంగాల అభివృదికి పోరాటాలు చేయాలని సూచించారు. బహుజనులను కలుపుకొని లౌకిక శక్తుల సహాయంతో సామాజిక ఆర్థిక పోరాటాలకు ప్రణాళికలు రచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్ జి.రాజు పరంజ్యోతి మద్దిలేటి ఉప్పేర్ నరసింహ ఈదన్న రమేష్ నాయకులు తిమ్మప్ప విజయ్ కరెప్ప తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్లకు వెంటనే వేతనాలు అందజేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్కావెంజర్లకు విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని వెంటనే వారికి నగదు అందేలా చూడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్లకు సీఐటీయూ చేసిన పోరాటాల ఫలితంగా వేతనాలు విడుదల చేశారని తెలిపారు. కానీ ఇప్పటికీ వేతనాలు వారి చేతికి అందలేదన్నారు.అకౌంట్ నంబర్లు తప్పుగా ఉన్నాయని కొన్నిచోట్ల, మహిళా సంఘాలు ప్రధానోపా ధ్యాయులు మధ్య సమన్వయ లోపం తదితర సమస్యల వల్ల మరి కొన్నిచోట్ల ఇప్పటికి కూడా స్కావెంజర్లకు వేతనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇచ్చే వేతనాలే మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నారని అవి కూడా పెండింగ్‌లో పెడితే కార్మికులు వాళ్ళ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని వెంటనే కార్మికులకు నగదు అందేలా చూడాలని కోరారు. స్కావెంజర్లలపై అదనపు పని భారాలు తగ్గించాలని ఇచ్చే వేతనాలు ప్రతినెలా ఇవ్వాలని డిమాండు చేశారు. నేరుగా స్కావెంజర్ల ఖాతాలోనే నగదును జమ చేయాలని, 10 నెలలు కాకుండా సంవత్సరం మొత్తం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్‌ల కన్వీనర్‌గా రఘు కో కన్వీనర్‌గా తస్లీమా కమిటీ సభ్యులుగా మురళీ, రేణుక, సంతోషమ్మ ఆసియా జయమ్మ ,శాంతమ్మ, పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, గద్వాల మండల కన్వీనర్ రాజేష్ ,స్కావెంజర్ కార్మికులు మన్నెమ్మ ,మల్లమ్మ ,హనీఫ,హాజీరా భవాని తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీస్ షి టీమ్స్ ను సంప్రదించి వేధింపుల నుండి విముక్తి పొందాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం పోలీస్ షి టీం బృందాలు జిల్లా లో పర్యటిస్తూ బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, విద్య సంస్థలు, గ్రామ స్టేజీలలు నిఘా ఉంచడం జరుగుతుందని ఎక్కడైనా విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా పోలీస్ షీ టీమ్‌ను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా పాఠశాలలు, కలశాలలో అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ జనవరి మాసంలో 81 హాట్స్పాట్స్ విజిట్ చెయ్యడం జరిగిందనీ, వేధింపులకు సంబందించి 03 పిర్యాదులు రాగా 02 FIR కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్ చెయ్యడంతో పాటు మరో ఇద్దరికి కౌన్సిలింగ్ చెయ్యడం జరిగిందనీ అన్నారు. అబ్జర్వేషన్‌లో భాగంగా అమ్మయిలు మహిళలను వేదిస్తున్నటువంటి ఆకతాయిలను పబ్లిక్ ప్లేసెస్ అయినటువంటి బస్టాండ్స్, స్కూల్స్, రైల్వేస్టేషన్, కాలేజెస్ దగ్గర 18 మందిని రెడ్ హ్యాండెడ్ పట్టుకొని 17 మందిపై పెట్టి కేసులు నమోదు చేశామని, జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ పబ్లిక్ ప్లేసెస్, రైల్వే స్టేషన్, డిగ్రీ కాలేజీలో, ఇంటర్ కాలేజి, స్కూల్స్, పబ్లిక్ గాథరింగ్ ప్లేసెస్‌లో మొత్తం 13 అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు గురైన షి టీమ్ ను నేరుగా సంప్రదించలేని వారు '8712670312' ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

జోగులాంబ జాతర జయప్రదం చేయాలి

- హైదరాబాద్ బోనాల తరహాలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- జోగులాంబ బాల బ్రహ్మేశ్వర సేవాసమితి అధ్యక్షుడు బండి శ్రీనివాస్



నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ జాతరను జయప్రదం చేయాలని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర సేవాసమితి అధ్యక్షుడు బండి శ్రీనివాస్ కోరారు. శనివారం అలంపూర్ పట్టణంలోని హరిత హెూటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3వ తారీఖున అలంపూర్ పట్టణంలో వసంత పంచమి సందర్భంగా నిర్వహించనున్న జోగులాంబ జాతరను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ బోనాల తరహాలో నిర్వహించాలని, ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పించాలని కోరారు. దేశంలో ఐదవ శక్తిపీఠం తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన జోగులాంబ దేవి ఆలయం 2006 సంవత్సరంలో పునఃనిర్మాణం పూర్తిచేసుకుని, వసంత పంచమి రోజున పునఃప్రతిష్ఠ కావడంతో ప్రతి ఏడాది వసంత పంచమి రోజున జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం నందు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అలంపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు(బోరింగ్ శీను), అమ్మవారి ఉత్సవాలను ఒక జాతరగా నిర్వహించుటను ప్రారంభించారని గుర్తు చేశారు. బోరింగ్ శీను తోపాటు హైదరాబాద్ కి చెందిన వెంకన్న బాబు, బండి శ్రీను, బండి శివకుమార్ ల ఆధ్వర్యంలో 2015 నుండి ప్రతి ఏడాది జోగులాంబల బ్రహ్మేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో జోగులాంబ జాతరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా మహిళలు ప్రతి ఇంటి నుండి కలశాలను ఊరేగింపుగా తీసుకొస్తారని, వెయ్యి కలశాలతో జోగులాంబ అమ్మవారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, వెంకటరామిరెడ్డి, వెంకటరామయ్య శెట్టి, రమేష్ గుప్తా, నాగార్జున రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, నాగ మల్లయ్య, సుధాకర్, మాధవి, సంజీవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

- ఏబీసీడీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి
- మాదిగ సోదర సోదరీమణులు తప్పకుండా హాజరు కావాలి
- మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య మాదిగ



నవతెలంగాణ-ధరూర్

కేటిదొడ్డి మండల కేంద్రం.. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం వాల్ పోస్టర్‌లను కేటిదొడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కేటిదొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు ఏబీసీడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌరవ మందకృష్ణమాదిగ ఈ యొక్క లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. కావున ఈ యొక్క కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉపకులాలు మాదిగ, మాదిగ ఉపకులాల్లో ఎదిగిన వంటి ప్రజాప్రతినిధులు ప్రతి మాదిగ సోదర సోదరీమణులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా డప్పు కళాకారులు, కేటి దొడ్డి మండలంలోని అన్ని గ్రామాలు ఎస్సీ మాదిగ 58 ఉపకులాల ప్రతి మాదిగ సామజిక వర్గం బిడ్డలు భుజాన డప్పును వేసుకొని మాదిగల సాంస్కృతిక చిహ్నంగా ఉన్నటువంటి డప్పును ప్రతి ఒక్కరూ విధిగా తీసుకొని రావాలని ప్రపంచంలోనే అతిపెద్ద భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన లక్షల డప్పులతో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో మాదిగల ఆవేదనను ప్రపంచానికి చాటింపు చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మసీద్ తాయప్ప, నక్కలి నర్సింలు, టి.మాషప్ప, కర్రెప్ప, రాజు, ఎం.మల్లేష్ మాదిగ, దేవదాస్, రంగస్వామి, ఇర్కిచేడు అధ్యక్షులు లక్ష్మణ్, పాగుంట అధ్యక్షులు ఆంజనేయులు, పాతపాలెం అధ్యక్షులు స్వామి, నర్సింహా, కృష్ణ, వన్నప్ప, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలి

- వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి వ్యవసాయ అధికారులకు సూచించారు. శనివారం వ్యవసాయ డైరెక్టర్ గోపి జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గద్వాల మండలం చేనుగొనిపల్లి రైతు వేదిక నుండి జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి జిల్లా అధికారులకు పలు సూచనలు సూచించారు. రైతులకు యూరియా, డిఏపి తగినంత అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వాటి నిలువల గురించి, రైతు భరోసా గురించి రైతులకు వివరించాలని తెలిపారు. రైతు భరోసా వివరాలు, వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి పోర్టర్ లో పొందపరచాలని సూచించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి 2000 ఎకరాలు డిజిటల్ పంట సర్వే చేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, గద్వాల మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ, ఎన్నికల బడ్జెట్ పేదలకు నిరాశ

- తెలంగాణకు మొండిచేయి
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ సామాన్యులను, కష్టజీవులను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రాన్ని కూడా పట్టించుకోలేదని, గద్వాల్ జిల్లా రైల్వే ప్రాజెక్టులకు నిధులివ్వలేదు. వ్యాపారులకు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, దేశ సమ్మిళిత అభివృద్ధి బడ్జెట్ కాదు. సీతారామన్ బీజేపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోడానికే ఈ బడ్జెట్. ఎన్నికలు ఉన్నరాష్ట్రాలకు, రాజకీయా అవసరాలు ఉన్న ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణకు, గద్వాల జిల్లాకు మొండిచేయి చూపడం ఇక్కడి బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలి. ఇది ఆశల బడ్జెట్ సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్ అని అన్నారు.

వీరన్నకు బండ్ల జ్యోతి సంతాపం



నవతెలంగాణ-గట్టు

కె.టి దొడ్డి మండల కేంద్రానికి చెందిన బుడ్డ వీరన్న పచ్చర్ల స్టేజి దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించారు . ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి గద్వాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, నాయకులు చంద్రశేఖర్, నవీన్ కుమార్ రెడ్డి, కురుమన్న, నసీర్, యుగేందర్ గౌడ్ పాల్గొన్నారు.



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రానికి చెందిన మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు అన్న కుమారుడు బుడ్డ వీరన్న పార్చర్ల స్టేజి దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించారు. వెంటనే విషయం తెలుసుకొని గద్వాలలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని, మార్చురిలో వీరన్న భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

రెండు సోలార్ లైట్ ఏర్పాటు

నవతెలంగాణ-గట్టు

భవిష్య భారత్ ఎల్ టి ఐ మిలిటరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోయలగూడెం గ్రామానికి రెండు సోలార్ విద్యుత్ లైట్ లు ప్రారంభించిన గ్రామంలో రెండు సోలార్ విద్యుత్ వీధిలైట్లను ఏర్పాటు చేపించారు.. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామాలలోని ఎన్నో ఏళ్లుగా ఇక్కడికి చీకటి ప్రదేశంలో ఉండేది అలాంటిది స్వచ్ఛంద సంస్థ వాలు ఇలాంటి ఏర్పాటు చేయడం వల్ల చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలోని రామాంజనేయులు,వీరేష్ గౌడ్,అంతంపల్లి కిష్టప్ప గౌడ్,గురు నరసింహులు, ఒగ్గాని ఈరన్న, ఉప్పరీ వెంకటేష్, యూత్ సభ్యులు వేరేష్ , వేణు గోపాల్, నాగరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్ వాల్మీకి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
5
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాము యొక్క భద్రతా చర్యలను కలెక్టర్ గమనించి, పరిసరాలను చూసి గోదాం పటిష్ట బందోబస్తు మధ్య ఉందని, నలువైపులా సీసీ కెమెరాల నిఘాలో గోదాం ఉందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ నాయక్, కలెక్టరేట్ సీ-సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, నాయబ్ తహసిల్దార్ రాణి దేవి, బిజెపి నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎరుకలి వెంకటయ్య, టీడీపీ నాయకులు రాఘవ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

7న లక్ష డప్పులు.. వేలగొంతులు



నవతెలంగాణ-ఊట్కూర్

పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 7న తలపెట్టిన లక్ష డప్పులు.. వేలగొంతులు కార్యక్రమానికి సంభందించిన గోడపత్రిక- కరపత్రాలను ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం కరపత్రం విడుదల చేశారు ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్ కొండన్ భరత్ రంగమొల్ల దశరథ్ హనుమంతు మాట్లాడుతూ ఈనెల 7న జరిగే లక్షల డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి మాదిగ ఇంటికి కరపత్రం చేరేలా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్క మాదిగ ప్రతి ఇంటి నుండి డప్పుతో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కి తిమ్మప్ప,కొక్కు నరసింహ, కుండ వెంకటప్ప, మహేష్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్



నవతెలంగాణ-నారాయణపేట

డ్రగ్స్ వాడకం నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు ఎవరైనా విక్రయించిన, నిల్వ ఉంచిన, సేవించినచో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎక్సైజ్ ఎస్సైలు గురువయ్య, శిరీష, సివిల్ ఎస్సై వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్, అధ్యాపకులు జహీరుద్దీన్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ కం డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్ అహ్మద్, కళాశాల పిడి వి.విజయ్ కుమార్, కళాశాల హెల్త్ సూపర్వైజర్ హస్నొద్దీన్ పాల్గొన్నారు.

ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు కల్వకుర్తి బస్టాండ్ సందర్శన



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

బస్టాండ్ అవరణలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని శనివారం టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి శుద్ధి కేంద్రాలను పరిశీలించి అందులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోపం, అపరిశుభ్రంగా ఉండడం గమనించి సరైన నిర్వహణతో పాటు పరిశుభ్రంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా తాగునీరు అందించవల్సింగా నిర్వహణ సిబ్బందికి సూచించారు. బస్టాండ్ అవణరణలో ప్రయాణికులు తెలియజేసిన సమస్యలను, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేల ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ఒకరి రక్తదానం.. మరొకరికి ప్రాణదానమని.. యువకులందరూ రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి.. అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వీరారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 3న జడ్చర్ల పట్టణంలో నిర్వహించనున్న మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలకు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన జన్మదినం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

లక్ష డప్పులు, వేయి గొంతులు సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో శనివారం లక్ష డప్పులు, వేయి గొంతులు సభ విజయవంతం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు ఆది సోమనాథ్, యాపచెట్టు లాలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ ఏర్పాటులో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమంలో ప్రతి దళిత నాయకుడు విధిగా డప్పుతో సభకు హాజరై మాదిగల సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. మాదిగల న్యాయబద్ధమైన డిమాండ్‌ను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రశాంత్, ఆది కిరణ్, శ్రీహరి, బాబు, బాలకృష్ణ, ఆది వెంకటేష్, కార్తీక్, ఆది మధు పాల్గొన్నారు.



జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెల రోజుల పాటు '30 పోలీస్ ఆక్ట్' అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాలులో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడె విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండాపై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై చట్టపరమైన కేసులను నమోదు చేయ బడతాయని తెలిపారు. చట్టపరంగ జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినచొ 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శికి నాయకుల వినతి

నవతెలంగాణ-నారాయణపేట

కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించె విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి సీపీఐ(ఎం) నాయకులు వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట జిల్లాలోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవాలని ఇటీవల నూతనంగా ఎన్నుకోబడ్డ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, ఆర్.వెంకట్రాములుకు వినతిపత్రం సమర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రామ్, సీపీఐ(ఎం) కోటకొండ గ్రామ కార్యదర్శి గుండెగారి దస్తప్ప వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కె.కాశప్ప, ఎస్ఎఫ్ఐ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు జి.మల్లేష్, ప్రజానాట్యమండలి నాయకులు రవికుమార్, హైదరాబాదులోని సీపీఐ(ఎం) కార్యాలయం మాకినేని బసవ పున్నయ్య భవనంలో వినతిపత్రం అందజేశారు. కోటకొండ గ్రామంను మండల కేంద్రంగా చేయడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రాజకీయ కారణాలతోనే గ్రామం మండల కేంద్రంగా ప్రకటించబడడం లేదని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గ్రామంలో 150 రోజులపాటు రిలే దీక్షలు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిం దని, ఈ నిరసనల్లో వివిధ కులాలు వివిధ వర్గాల వాళ్ళు ఐక్యంగా ఉండి ఉద్యమించారని గుర్తు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా నారాయణపేటలో ఎన్నికల సభలో కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

సీపీఐ(ఎం) తరపున కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవాలని కోరారు. ఈ విషయంపై సీపీఐ(ఎం) జిల్లా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్పందిస్తూ తప్పకుండా సీపీఐ(ఎం) తరపున రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సమయం



కుదిరితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని తెలిపారు.

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-నారాయణపేట



గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాకు చెందిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతలను నోడల్ అధికారులకు అప్పగించారు. ఇప్పటికీ ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలకు సిద్ధం చేయగా ఎన్నికల పర్యవేక్షకులకు సంబంధించి 12 మంది అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో అంశంపై ఒక్కో అధికారిని నియమించి పర్యవేక్షించె బాధ్యతను అప్పగించారు. ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసినా ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డీఈవో గోవింద రాజులు మాన్ పవర్ మేనేజ్‌మెంట్, డీఆర్డీఓ మొగులప్ప, బ్యాలెట్ బాక్స్ మేనేజ్‌మెంట్, డీటీవో మెగా గాంధీ రవాణా, పీఆర్డీఈ జ్యోతి శిక్షణ, డీపీవో జాన్ సుధాకర్ సామగ్రి మేనేజ్‌మెంట్, జెడ్పీ సీఇఓ భాగ్యలక్ష్మి ఎంసీఎంసీ మేనేజ్‌మెంట్, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, ఆంజనేయులు ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్, డిసిఓ సుదర్శన్ పరిశీలకులు, అంజయ్య బ్యాలెట్ పేపర్ మేనేజ్మెంట్, ఎంఎ రషీద్ మీడియా మేనేజ్మెంట్, యోగానంద్ హెల్ప్‌లైన్ గ్రీవెన్స్, డీపీఓ కృష్ణ, రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తారని కలెక్టర్ వెల్లడించారు.

ఆడపిల్లలు వేధింపులకు గురైతే షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలి



నవతెలంగాణ-నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం షీ టీమ్ పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్‌మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్‌ఫోన్‌లో బ్యాడ్ కామెంట్స్, అనుచిత వ్యాఖ్యలు మొదలగు సమస్యలపై విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహి ళలకు విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైన, వేధింపు లకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. లేదంటే షీ టీమ్ నం. 8712670398 కు కాల్ చేసి సమస్యని చెప్పవచ్చు అని, కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీమ్ యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఏహెచ్‌టీయూ మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించడానికి పనిచేస్తుందని తెలిపారు. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరి చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఏహెచ్‌టీయూ పనిచేస్తుందని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్‌లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని, బాధిత మహిళలు భరోసా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ని సంప్రదించవచ్చని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు లెక్చరర్లు, భరోసా సెంటర్ ప్రమీల, దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

టైలర్లను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

- ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం

నవతెలంగాణ-ఊట్కూర్



టైలర్స్ కుట్టు మిషన్ పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం అన్నారు. శనివారం ఊట్కూరు మండల కేంద్రంలో శక్తి టైలర్స్ కార్మికుల అధ్వర్యంలో ముంబై టైలర్ షాప్ దగ్గర బాబు టైలర్ అధ్యక్షతన ఊట్కూర్‌లో సభ్యుల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు. శక్తి టైలర్స్ సొసైటీ సంఘం రిజిస్ట్రేషన్ అయ్యి 25ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా సంఘం అధ్యక్షుడు బాబు అహ్మద్, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు విఖార్, యూనూస్, అంజాద్, జఫూర్ మున్వర్, మహమ్మద్ షా, ఫజల్ కలిసి మాట్లాడుకున్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సలీమ్ హాజరై మాట్లాడుతూ హ్యాండ్లూమ్ సొసైటీ క్రింద అంతర్భాగంగా ఉన్న బట్టల కుట్టు యంత్రాలు నడిపే కార్మికులు సంవత్సరాల తరబడి పనిచేస్తున్న పీస్ వర్కర్స్ బటన్ హోల్స్ కట్ పీస్ గార్మెంట్స్‌లలో పనిచేస్తున్న వారు చాలీచాలని వేతనాలతో గిట్టుబాటు కాక కుంగిపోతున్నారు రోగాలు. శరీరంలో నొప్పులతో దుర్భరంగా పరిస్థితిలో తయారయ్యారన్నారు. సంవత్సరాల తరబడి పని చేస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు ఏవి నేటి వరకు వారికి వర్తించడం లేదన్నారు. పిన్న వయసు నుంచి పండు ముసలి వరకు రెక్కలాడితే డొక్కా నిండని జీవితాలు చాలిస్తున్నారన్నారు. మరో పక్క వీరికి జీవన భద్రత కరువైనది. వేలాది మంది స్వయం ఉపాధి పొందుతున్నారు ఎన్నో కుటుంబాలు కుట్టు పని మీదనే ఆధారపడి ఉన్నారు. మారుతున్న పరిస్థితుల్లో రెడీమేడ్ గార్మెంట్స్ మార్కెట్‌లో డిమాండ్ పెరిగిపోయిందని. వీటితో చాలామంది ఉపాధిని కోల్పోతున్నారు. పని దొరకకా బ్రతుకులు వీధిన పడ్డాయన్నారు. అసంఘటితరంగాల్లో పనిచేస్తున్న చేనేత ఉన్ని బట్టల సొసైటీలకు సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ బీమా తదితర ప్రభుత్వ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు వర్తించే విధంగా టైలర్స్ జీవన భద్రత కై ఇన్సూరెన్స్ ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు పెళ్ళికానుక, ప్రసూతి కింద రూ.50వేలు సహజ మరణానికి రెండు లక్షలు రూపాయల వర్తింపజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూమిలేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా కు అవకాశం కల్పించాలన్నారు మరి ఎలాంటి ఆస్తులు లేని భూమిలేని టైలర్స్ కూడా ఇట్టి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక కార్మికులకు బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలం కేంద్రంలో వందల వేల మంది ఇట్టి చిన్న తరహా పరిశ్రమల ఉపాధికి అవకాశం ఉందన్నారు. స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రభుత్వం చేయూతనిచ్చి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు అర్హులందరికీ తక్షణమే ఇవ్వాలన్నారు. టైలర్స్ అసోసియేషన్ జిల్లా రాష్ట్రస్థాయిలో బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వెంకటేష్ అఫ్జల్ మున్నాలు పాల్గొన్నారు.

నేటి నుంచి గట్టు తిమ్మప్పస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మక్తల్

కొలిచిన వారికి కొంగు బంగారమై భాసిల్లుతున్నారు మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామ శివారులోని కొండపై వెలసిన శ్రీ గట్టు తిమ్మప్పస్వామి వారు భక్తుల పాలిట కొంగుబంగారమై కొలిచే వారికి కోరిన వరాలు ఇస్తారని భక్తులు ప్రతీతి మండలం రోజులపాటు స్వామి వారిని సేవించిన వారికి సంతాన లేమితో బాధపడే వారికి సంతాన ప్రాప్తి విద్యార్థులకు విద్యను యాకార్థులకు కీర్తిని ప్రసాదిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం, సుమారు 400ఏళ్ల క్రితం మద్వార్ గ్రామ శివారులోని గుట్టపై శ్రీ గట్టు తిమ్మ (శ్రీ లక్ష్మి వెంకటేశ్వ) స్వామి వెలసినట్లు ప్రతీతి. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి 7వ తేది వరకు ఆరు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంసుందరంగా తీర్చిదిద్దారు. పూర్వం గ్రామ శివారులోని సమీపంలో పశువుల కాపరులు ప్రతిరోజు పశువులను గుట్టపై తీసుకువచ్చే వేపుకుని వెళ్లేవారట. పశువుల కాపరి ప్రతిరోజు గట్టు తిమ్మప్ప స్వామి వారు ఓ పశువుల కాపరిగా వారికి పరిచయమై వారు తెచ్చిన సద్ది తింటూ వారితో పాటు ఆటలాడుతూ ఉండేవారట. పచ్చని చెట్లు ప్రాంతంలో వెలసిన గట్టు తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శించుకోవటానికి పాలమూరు జిల్లా నుంచే కాకుండా ముంబై సోలాపూర్, పూణే, హైదరాబాద్ వంటి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలి వస్తుంటారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం విద్య వైద్య సదుపాయాలు కల్పించారు.

4న రథసప్తమి రథోత్సవం..

మంగళవారం రథసప్తమి రోజు ఉదయం పంచామృత అభిషేకము, తులసి, పుష్పార్చన జరుగును. ఉదయం 11గంటలకు శ్రీ లక్ష్మీ పద్మావతి, వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణోత్సవం జరుగును. మ.2గంటల నుంచి 4గంటల వరకు బాలబాలికలచే డాన్స్, కోలాటం, డా "ఆశప్ప ఆధర్యంలో అడుగుల భజన జరుగును. సాయంత్రం రథోత్సవము జరుగును. రాత్రి సంప్రదాయ స్వత్యతంతో కూచిపూడి నాట్య ప్రదర్శన మఖ్తల్ వారిచే, మిమిక్రి, దాండియా, సాంస్కృతిక, కార్యక్రమాలు డా.వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేచె ప్రారంభించెదరు. ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు సంతోష రెడ్డి గాళ్ళ రాములు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ ఆశప్ప బొంబాయి శంకరప్ప వడ్ల సత్యనారాయణ బుడబోయి కిష్టప్ప పేట సౌరప్ప గణపురం వెంకటప్ప బాటా విశ్వనాథ్ ఎర్ర తాయప్ప ఎర్రంకొల్ల లక్ష్మయ్య హరికేరి సావరప్పా ఉన్నారు.

కేంద్ర కార్మిక బడ్జెట్ పత్రాలను దహనం చేసిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-నారాయణపేట

2025-26 కేంద్ర ప్రభుత్వం శనివారం నిర్మలా సీతారామన్ చేత ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షక, ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర నమూనా బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ప్రధాని మోదీ రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించలేదని, విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయరంగం పారిశ్రామిక రంగం కుదేలు అవుతాయన్నారు. ఉపాధి పథకానికి తగిన నిధులు కేటాయించలేదని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయలేదని విమర్శించారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏ తదితర స్కీములలో పనిచేస్తున్న కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలన్న డిమాండ్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. భీమా రంగంలో 74 శాతం ఉన్న ఎఫ్‌డీఐని 100 శాతానికి పెంచడం ఎల్ఐసీని పూర్తిగా ధ్వంసం చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఖనిజ సంపద ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం తదితర నిర్ణయాలతో బడ్జెట్ కూడుకొని ఉన్నదని అందువల్ల ఈ నమూన బడ్జెట్ పత్రాలను దహనం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కే.కాశప్ప, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల సగర ఉప్పర సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలోని అన్ని గ్రామాల సగర ఉప్పర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమక్షంలో మండల సగర ఉప్పర సంఘం, సగర యువజన సంఘం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సగర ఉప్పర అధ్యక్షుడిగా బూదూరు సాయన్న, సగర ప్రధాన కార్యదర్శిగా వావిలాల సత్యం, కోశాధికారిగా గంగాపురం మురళి, యువజన సంఘం అధ్యక్షుడిగా బూదూరు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా చంద్రకాంత్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ అధ్యక్షులు సాయన్న, యువజన సంఘం అధ్యక్షులు యాదయ్యలు అభివృద్ధికై కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈనెల 16న నాగర్‌కర్నూల్‌లో జరిగే సగరుల బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులకు, యువజన సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని అవంచ గ్రామానికి చెందిన ఎల్లికట్ల సత్తయ్య 42 అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి మృతి చెందినట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయిన సత్తయ్య శనివారం ఉదయం శవమై కనిపించాడు. కట్టపైన మృతుడి చెప్పులు గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. మృతుడి భార్య అలివేల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి మృతి..

- అనాథలైన భార్యాపిల్లలు

నవతెలంగాణ - ఊరుకొండ

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామ శివారులో గల హనుమన్న గుట్ట పై శనివారం చోటుచేసుకుంది. కుటుంబీకులు.. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన బుసంద్రం బంగారయ్య (38) గత కొద్ది రోజులుగా మతిస్థిమితం కోల్పోయి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పరిగెత్తుకుంటూ వెళ్లి దేవాలయ సమీపంలో గల హనుమాన్ల గుట్ట పక్కన మృతి చెందాడు. దీంతో ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న బంగారయ్య అకాల మరణం చెందడంతో మృతుని భార్య మహేశ్వరి, ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని.. బాధిత కుటుంబ సభ్యులు, గుడిగానిపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

నవతెలంగాణ-కల్వకుర్తి

ప్రభుత్వ పాఠశాలలలో చదివే పేద విద్యార్థులకు మంచి చదువు చెప్పడంతో పాటు విద్యార్థుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కల్వకుర్తి పట్టణంలో కొనసాగుతున్న ఉర్కొండ కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ తరగతిలోని విద్యార్థులను చదివించారు. అలాగే విద్యార్థినులను మెనూ వివరాలను అడిగి తెలుసుకు న్నారు. కస్తూర్బా పాఠశాలలోని అన్ని రిజిష్టర్ల పరిశీలించారు. ఉపాధ్యాయునీలు రాత్రి విధులు నిర్వహిస్తున్నారని కావున విద్యార్థినిలకు ఇంటిని మర్చిపోయే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక భోజనాన్ని విద్యార్థినులకు అందించాలన్నారు. 10వ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో డీఈఓ కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, స్పెషల్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీల బృందం పాల్గొన్నారు.ఫ్ర